జాతీయ తెలుగు దినపత్రిక RNI-TGTEL/25/A0348
సందేశ టైమ్స్
నిజం దాగదు - వార్త ఆగదు
23-01-2026

# శ్రీశ్రీశ్రీ కళ్యాణ సుందర వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

సంగారెడ్డి /జనవరి 22 (సందేశం టైమ్స్:-పుల్కల్ మండలం ప్రతినిధి మహేష్ బాబు)



జిల్లాలోనే అతి పెద్ద ప్రాజెక్టు అయిన సింగూర్ ప్రాజెక్టు ఆ ప్రాజెక్టు సమీపంలో లో శ్రీశ్రీశ్రీ కళ్యాణ సుందర వెంకటేశ్వర దేవాలయం ప్రసిద్ధి చెందింది. పుల్కల్ మండల పరిధిలోని పలు ప్రముఖ ఆలయాల్లో సింగూర్ లోని శ్రీశ్రీశ్రీ కళ్యాణ సుందర వేంకటే శ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి గాంచింది. ఆ దేవలయం ఇక్కడ నాలుగు దశాబ్దాలుగా భక్తులు స్వామి దేవాలయం కు వచ్చి పూజిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని కాకుండా వివిధ రాష్ట్రాల్లో నుండి వచ్చిన పర్యటకులు సింగూర్ ప్రాజెక్ట్ సందర్శించి అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్శించుకుంటారు. ఈనెల 23 నుంచి వేంకటే శ్వరస్వామి 39వ బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. శుక్రవారం పుణ్య వాచనంతో కార్యక్రమాలు ప్రారంభమై సోమవారం చక్రవరి తెప్పోత్సవంతో ఉత్స వాలు ముగుస్తాయి. ఏటా నిర్వహించే ఈ బ్రహ్మోత్స వాలను 'సింగూరు జాతర'గా పిలుస్తారు. ఏ జాతర సింగూర్ ప్రాజెక్ట్ డిఈఈ సి.నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని ఆలయ పూజారి బెల్లంకొండ శ్రీనివాస్ ఆచార్యులు అన్నారు. ఆచార్యులు మాట్లాడుతూ ఆలయ పురాణం 80వ దశకంలో సింగూరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పటి ఇంజినీర్లు, ఉద్యోగులు ఈ ఆలయాన్ని నిర్మించారు. 1987 నుంచి ప్రతి సంవత్సరం సింగూర్ ప్రాజెక్టు నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలోనే బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. సింగూర్ పుల్కల్ పరిధిలో ఆలయం ప్రాజెక్టు ఇంజినీర్లలో ఓ ఉన్నతాధికారి ఈ ఆల యానికి చైర్మన్ గా వ్యవహరిస్తారు. ఆలయ పరిసర గ్రామాలు, జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. ప్రత్యేక ప్రసాదం సంతానం లేని దంపతులకు ఇక్కడ గరుడ ప్రసాదం అందిస్తారు. ఈ ప్రసాదం సేవిస్తే సంతానం సిద్ధిస్తుందని నమ్మకం. స్వామి వారి పాదాల వద్ద ఉంచిన బాసికాలు ఇంట్లో పెడితే పెళ్లియోగం కలుగుతుందని భక్తులు నమ్ముతారు. ఈ అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ పూజారి బెల్లంకొండ శ్రీనివాసాచార్యులు అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ నంది కంటి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ కళ్యాణ సుందర వెంకటేశ్వర దేవాలయ బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా దేవాలయ మద్దనే ఉండి తగిన సౌకర్యాలు చూసుకుంటామని వారు అన్నారు.

# మేడారం జాతరకు రూ. 165 కోట్లతో రహదారుల నిర్మాణం, పటిష్టత

## - 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం

సందేశం టైమ్స్ హైదరాబాద్, జనవరి 22 :



ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని రూ. 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు రూ. 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాల పల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితోపాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమత్తులు చేపట్టడం జరిగింది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

# ధాన్యం దిగుబడి, కొనుగోళ్లలో దేశ చరిత్రలోనే ఆల్?టైమ్ రికార్డు

## - 25 ఏళ్లలో ఇదే అత్యధికం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్?లో కొనుగోలు చేసిన ధాన్యంలో కూడా దేశ చరిత్రలోనే ఆల్?టైమ్ రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గత 25 సంవత్సరాల్లో ఇదే అత్యధిక రికార్డు అని పేర్కొన్న ఆయన, 2025--26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రణాళికలపై బేగంపేట ఐఏఎస్ అధికారుల సంఘ భవనంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అమలు చేసిన రైతు అనుకూల విధానాల ఫలితంగా ఈ ఘనత సాధ్యమైందని, పౌర సరఫరాలు, నీటిపారుదల, వ్యవసాయ శాఖల సమన్వయం, రైతుల భాగస్వామ్యమే ఈ విజయంలో కీలకమని తెలిపారు. 2020--21లో నమోదైన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించి తాజా ఖరీఫ్ సీజన్?లో 71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి తెలంగాణ కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నబియ్యానికి బోనస్ కలిపి మొత్తం రూ.18,532.98 కోట్లను 14.20 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో కొనుగోళ్ల ప్రక్రియ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తయ్యిందని, ఇందుకు పౌర సరఫరాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఎఫ్?సీఐ, ప్రజాపంపిణీ వ్యవస్థకు సరఫరా చేయడంతో పాటు తెలంగాణ బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్?లో ఉన్న డిమాండ్?ను దృష్టిలో పెట్టుకుని ఎగుమతుల కోసం విధివిధానాలు రూపొందిస్తున్నామని, రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాలు అందించనున్నామని తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో అర్హులైన 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తూ నెలకు ఆరు కిలోల చొప్పున అందిస్తున్నామని, దీనిపై రూ.13,650 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. నిల్వ సామర్థ్యం, సైలో విధానంలో గోదాముల ఆధునీకరణ, మిల్లింగ్ రంగంలో కఠిన నిబంధనలు, కార్మిక వ్యవస్థ స్థిరీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇది రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# రూ.623 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ యూనిట్ల విస్తరణ

## - దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధుల సమావేశం




తెలంగాణ రాష్ట్రంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా సంస్థ తమ తయారీ యూనిట్లను విస్తరించనున్నట్లు ప్రకటించింది. శంషాబాద్, గాగిల్లాపూర్ ప్రాంతాల్లో రూ.623 కోట్ల పెట్టుబడితో ఈ విస్తరణ చేపట్టనున్నట్లు దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా వెల్లడైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారి దీపక్ శర్మతో సమావేశమై విద్యుత్ రంగంలో జరుగుతున్న మార్పులు, విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు, గ్రిడ్ ఆధునీకరణ, విద్యుత్ సామర్థ్య పెంపు, పరిశ్రమల పార్కులు, పట్టణ మౌలిక వసతులకు డిజిటల్ విద్యుత్ నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ యూనిట్ల విస్తరణతో ఎలక్ట్రికల్ భద్రతకు సంబంధించిన ఎయిర్ సర్క్యూట్ బ్రేకర్లు, మోల్డెడ్ కేస్ సర్క్యూట్ బ్రేకర్లు, కాంటాక్టర్లు, పుష్ బటన్?ల తయారీ సామర్థ్యం మరింత పెరుగనుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థకు తెలంగాణలో ఇప్పటికే 38 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఉండటం రాష్ట్రానికి ప్రత్యేక బలమని పేర్కొన్నారు. ఈ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందిస్తూ, 2047 నాటికి నెట్ జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో పర్యావరణ పరిరక్షణ కీలకమని అన్నారు. అలాగే ఇంధన నిర్వహణ, ఆటోమేషన్, విద్యుత్ వాహనాల భాగాల తయారీలో స్మార్ట్ కర్మాగారాల విస్తరణపై మంత్రులు చర్చించగా, ప్రస్తుతం దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాల్లో తెలంగాణ ఒకటిగా ఎదిగిందని వారు స్పష్టం చేశారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రవేశాల అవగాహనకు నాంది

## - అడ్మిషన్స్ బ్యానర్?ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డి జనవరి 22( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్ )



తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలు, సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించనున్న 2026--27 విద్యా సంవత్సర ప్రవేశాల అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రావిణ్య గారు అడ్మిషన్స్ బ్యానర్, పాంప్లెట్లను అధికారికంగా ఆవిష్కరించి నాంది పలికారు. ఈ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విశాలాక్షి, ఆర్?ఎల్?సీ డి. బహుమతి, విజిలెన్స్ అధికారులు గౌస్ పాషా, జగదీశ్వర్, అకడమిక్ కోఆర్డినేటర్ వసీముద్దీన్?తో పాటు జిల్లా పరిధిలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది ఆధ్వర్యంలో గౌరవప్రదంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు విశేష అవకాశాలు కల్పిస్తున్నాయని, 2026--27 విద్యా సంవత్సర ప్రవేశాలపై విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. మైనారిటీ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు అందించాలనే ప్రభుత్వ సంకల్పం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా ప్రతిబింబించిందని, జిల్లా యంత్రాంగం మరియు విద్యా సంస్థల సిబ్బంది సమిష్టి కృషితో ప్రవేశాల ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లనున్నట్లు వారు పేర్కొన్నారు.

# 1.5 కిలోల గంజాయి కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

## - సంగారెడ్డి × అదనపు జిల్లా సెషన్స్ కోర్టు తీర్పు

సంగారెడ్డి జనవరి 22( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ )



సంగారెడ్డి గౌరవనీయ × అదనపు జిల్లా ఑ సెషన్స్ జడ్జి కోర్టు, చీణూూ ూ.జ. నెం. 03/2020 (క్రైం నెం. 32/2019, ప్రొహిబిషన్ ఑ ఎక్సైజ్ స్టేషన్, సంగారెడ్డి) కేసులో తీర్పు వెల్లడిస్తూ, అక్రమంగా 1.5 కిలోల ఎండు గంజాయి తరలింపులో పట్టుబడిన ఎం.డి. సిరాజ్ (24), ఆటో డ్రైవర్, ఫతేనగర్--జోగిపేటకు చెందిన నిందితుడిని దోషిగా నిర్ధారించి ఐదు (05) సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ. 25,000/- జరిమానా విధించింది. డీటీఎఫ్ బృందం నిర్వహించిన రూట్ వాచ్ సమయంలో గంజాయి స్వాధీనం చేసుకున్న ఘటనపై నమోదైన ఈ కేసులో దర్యాప్తును ప్రొహిబిషన్ ఑ ఎక్సైజ్ ఇన్?స్పెక్టర్ జె. మధుబాబు నిర్వహించి చార్జ్?షీట్ దాఖలు చేయగా, కోర్టులో విచారణను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. రాజేశ్వర్ మరియు ప్రొహిబిషన్ ఑ ఎక్సైజ్ కానిస్టేబుల్ సి.హెచ్. రాములు సమర్థవంతంగా నిర్వహించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే నిందితుడికి శిక్ష పడడం సాధ్యమైందని అధికారులు తెలిపారు.

# శ్రీకృష్ణ స్పోర్ట్స్ క్లబ్ ఓపెన్ టు ఆల్ టోర్నమెంట్‌కు విశేష స్పందన

వట్పల్లి, జనవరి22 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్) సంగారెడ్డి జిల్లా



వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో శ్రీకృష్ణ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ రెండో రోజు అట్టహాసంగా కొనసాగింది. భారీ సంఖ్యలో క్రీడాకారులు, ప్రేక్షకులు పాల్గొని క్రీడా ఉత్సవంగా మార్చిన ఈ టోర్నమెంట్?లో, క్రీడాకారులు--ప్రేక్షకుల కోసం కడుపు నిండా భోజనాలు ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "క్రీడలతో పాటు ఆతిథ్య సంప్రదాయం మరవెల్లి ప్రత్యేకత" అని నిర్వాహకులు పేర్కొనగా, భోజనాల ఏర్పాట్లకు పెద్ద మనసుతో ముందుకొచ్చిన అల్లాదుర్గం విష్ణును శ్రీకృష్ణ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్, జూనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని టోర్నమెంట్ విజయవంతానికి తోడ్పడ్డారు. "క్రీడల ద్వారా గ్రామీణ యువతలో ఐక్యత, శారీరక దృఢత్వం పెరుగుతుంది" అన్న సందేశం ఈ టోర్నమెంట్ ద్వారా మరింత బలంగా వినిపించింది.

# ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన తో బాధిత కుటుంబానికి భరోసా.

మెదక్ /అల్లాదుర్గం జనవరి 22(సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి అనిల్ కుమార్ )




అల్లాదుర్గం మండలం బహిరన్ దిబ్బ గ్రామానికి చెందిన సిరూరి మల్లేశం అనారోగ్యంతో మరణించగా అయన ఎస్ బిఐ బ్యాంకు లో ఈ యొక్క బీమా ఆ కుటుంబానికి అండగా ఆదుకుంది.కేవలం రూ.436.వార్షిక ప్రిమియంతో ఈ పథకం ద్వారా రూ 2 రెండు లక్షల బీమా సొమ్ముని నామిని తన భార్య లక్ష్మి ఖాతాలో జమ చేసారు.బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ బీమా పథకానీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీకేతకి సంగమేశ్వర స్వామి జాతరను శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, జనవరి 22 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్ )సంగారెడ్డి జిల్లా**




మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 12 నుంచి 20 వరకు జరగనున్న ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతరను అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ, భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, స్నాన ఘాట్లు, టాయిలెట్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్, అగ్నిమాపక ఏర్పాట్లు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్?డెస్క్, వీల్?చైర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. దేవస్థానం పరిసరాలు, పార్కింగ్ ప్రాంతాలు, మహిళల స్నాన ఘాట్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి మహిళా పోలీసులను నియమించాలని సూచించారు. జాతర నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులతో వాట్సాప్ గ్రూప్ ద్వారా నిరంతర సమన్వయం కొనసాగించాలని ఆర్డీవోను ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, దేవస్థానం ఈవో శివ రుద్రప్ప, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాలిబాట నుంచి కార్ల వరకు, ఎడ్ల బండి నుంచి హెలికాప్టర్ వరకు మేడారం ప్రయాణం భక్తులు హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవాలి : మంత్రి సీతక్క




ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క--సారలమ్మలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెలికాప్టర్ సేవల ప్రారంభ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, గతంలో కాలినడకన, ఎడ్ల బండ్లపై మేడారానికి వచ్చిన భక్తులు నేడు ఆధునిక సౌకర్యాలతో హెలికాప్టర్ ద్వారా త్వరితగతిన అమ్మవార్ల దర్శనం చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి మేడారం వరకు వెళ్లి తిరిగి వచ్చేలా ఒక్కొక్కరికి ముప్పై ఒక వేల రూపాయల టికెట్ ధరను, అలాగే మేడారం పరిసర ప్రాంతాల్లో విహార యాత్రకు నాలుగు వేల ఎనిమిది వందల రూపాయల టికెట్ ధరను నిర్ణయించినట్లు వివరించారు. గతంలో మహాజాతరకు నామమాత్ర నిధులే కేటాయించారని, ప్రస్తుతం ప్రజాప్రభుత్వం అమ్మవారి గద్దెల పునరుద్ధరణతో పాటు అభివృద్ధి పనుల కోసం రెండు వందల యాభై ఒక కోట్ల రూపాయలను వెచ్చించిందని పేర్కొన్నారు. ఈ హెలికాప్టర్ సేవలు నేటి నుంచి ఈ నెల ముప్పై ఒకటివరకు కొనసాగుతాయని, గత పది సంవత్సరాలుగా సేవలందిస్తున్న థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ నిర్వహణను చేపడుతుందని తెలిపారు. బుకింగ్ కోసం తొమ్మిది ఆరు ఏడు ఆరు మూడు రెండు శూన్యం ఒక మూడు తొమ్మిది, ఎనిమిది ఐదు మూడు శూన్యం శూన్యం నాలుగు మూడు శూన్యం తొమ్మిది, ఏడు ఆరు ఆరు శూన్యం తొమ్మిది మూడు తొమ్మిది ఐదు శూన్యం తొమ్మిది ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని, అలాగే హెలిట్యాక్సీ డాట్ కామ్ వెబ్?సైట్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని మంత్రి తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

**– మాదకద్రవ్యాల నిరోధానికి శాఖల సమన్వయం తప్పనిసరి**
**–అడిషనల్ కలెక్టర్ పాండు, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు**

**సంగారెడ్డి, జనవరి 22 (సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్)**

యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కఠిన చర్యలు చేపట్టి సంగారెడ్డి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అడిషనల్ కలెక్టర్ పాండు అన్నారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్?తో కలిసి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ (చీజూ=ఐ) జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రవాణా, వినియోగానికి పాల్పడితే ఎన్?డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు తప్పవన్నారు. డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎవరూ మాదకద్రవ్యాలకు బానిసలు కావొద్దని, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అర్బన్, రూరల్ తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, డ్రగ్స్ వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిరోధక కమిటీలు చురుకుగా పనిచేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ముఖ్యంగా విద్యాసంస్థల్లో సూక్ష్మ నిఘా ఏర్పాటు చేసి విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి సాగు చేస్తున్న వారిని గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో డ్రగ్స్ నిరోధానికి వివిధ కళాశాలలు, శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్?తో పాటు గీతం యూనివర్సిటీ, మహేశ్వర మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ విద్యాసంస్థలు, వోక్సెన్ యూనివర్సిటీ ప్రతినిధులు, డీడబ్ల్యువో, డీసీహెచ?స్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఆర్టీసీ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**– గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి**
**– జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, జనవరి 22 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్) సంగారెడ్డి జిల్లా**




గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల మొదటి బ్యాచ్ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం--2018పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన సర్పంచులకు ఆరు బ్యాచులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఇందులో గ్రామ పంచాయతీ పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనతో పాటు కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని సర్పంచులు తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీపీఓ జానకి రెడ్డి, డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మట్టపల్లి పర్యటన ఏర్పాట్ల పరిశీలన లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుక్రవారం (23-1-2026) సూర్యాపేట జిల్లా మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం మట్టపల్లి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ కె. నరసింహతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డయాస్ ఏర్పాటు, ప్రముఖులు మరియు ఇతరుల సీటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎల?డీ ల ఏర్పాటు, డయాస్ పక్కనే వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు సంబంధించిన శిలాఫలకాల ఏర్పాట్లు పరిశీలించడంతో పాటు గవర్నర్?కు ఇచ్చే పోలీస్ గౌరవ వందనం, వివిధ శాఖల స్టాల్స్, దేవాలయ డెకరేషన్ తదితర ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులు, సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. గవర్నర్ రాక నుంచి తిరుగు ప్రయాణం వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా హుజూర్నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద రూ.126 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం, కోదాడలో రూ.50 కోట్లతో నిర్మించనున్న జవహర్ నవోదయ విద్యాలయ భవనం, మట్టపల్లి ఆలయ ప్రాంగణంలో రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న డార్మెటరీ, కిచెన్ షెడ్, తాగునీటి ట్యాంకు, అలాగే మరో రూ.కోటి వ్యయంతో యాత్రికా సదన్, పిపిజిఐ షెడ్, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. గవర్నర్ దేవాలయ ఆవరణలో వ్యవసాయ, పౌర సరఫరాలు, ఉద్యాన, డిఆర్డిఏ, విద్య, నీటిపారుదల, గృహ నిర్మాణ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్?ను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి కిరాణా సామాగ్రి పంపిణీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి సహాయం



**వట్పల్లి జనవరి 22( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్ )**

సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలోని బిజిలిపూర్ గ్రామానికి చెందిన ఏనే రమేష్ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం అగ్నిప్రమాదం జరిగి ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో కుటుంబ సభ్యులు దుస్తులు సహా అవసరమైన సామగ్రిని కోల్పోయిన నేపథ్యంలో, విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి అవసరమైన కిరాణా సామగ్రిని అందజేయించారు. ఈ సహాయాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ నాగమణి--నర్సింలు, ఉపసర్పంచ్ శోభ--మచ్చందర్, మాజీ ఎంపీటీసీ సదానందం, గ్రామ అధ్యక్షుడు మల్లేశం, మండల మైనార్టీ అధ్యక్షుడు షబోద్దిన్ (బిజిలిపూర్), వార్డు సభ్యులు, బీఆర్?ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. “ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.

# భారత్ భవిష్యత్ నగరంలో 100 మెగావాట్ల కృత్రిమ మేధస్సు డేటా కేంద్రం -- రూ.5,000 కోట్ల పెట్టుబడితో యూపీసీ వోల్ట్‌తో తెలంగాణ ప్రభుత్వానికి అవగాహన ఒప్పందం

**సూర్యాపేట సందేశం టైమ్స్ :**





తెలంగాణను దేశంలోనే అగ్రశ్రేణి కృత్రిమ మేధస్సు డేటా కేంద్రాల కేంద్రంగా తీర్చిదిద్దాలనే తెలంగాణ అభ్యుదయం--2047 దృష్టిలో భాగంగా, ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా నెదర్లాండ్స్?కు చెందిన యూపీసీ పునరుత్పాదక విద్యుత్ సంస్థ మరియు వోల్ట్ డేటా కేంద్రాల సంయుక్త సంస్థ యూపీసీ వోల్ట్?తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, భారత్ భవిష్యత్ నగరంలో 100 మెగావాట్ల సామర్థ్యంతో అత్యాధునిక కృత్రిమ మేధస్సుకు అనుకూలమైన డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేయనుండగా, దీనికి అనుబంధంగా 100 మెగావాట్ల సామర్థ్యంతో నిరంతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టును కూడా అభివృద్ధి చేయనున్నారు. ఐదేళ్ల కాలంలో రూ.5,000 కోట్ల పెట్టుబడితో అమలు చేయనున్న ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలో మూడు వేలకుపైగా, కార్యకలాపాల దశలో ఎనిమిది వందలకుపైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలను కల్పించనుంది. రాష్ట్ర గ్రీన్ ఓపెన్ యాక్సెస్ విధానం కింద పూర్తిగా కాలుష్యరహిత విద్యుత్ వినియోగంతో ఈ డేటా కేంద్రం పనిచేయనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్య సాధనకు అత్యున్నత డిజిటల్ మౌలిక సదుపాయాలు కీలకమని పేర్కొన్నారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణను ప్రపంచ స్థాయి కృత్రిమ మేధస్సు డేటా కేంద్రాల కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.